నర్సంపేటరూరల్ : నర్సంపేట ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నల్లబెల్లి: ఎంపీడీవో కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న మాజీ సర్పంచ్‌లు, చెన్నారావుపేటలో, ఖానాపురంలో వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్‌లు

బిల్లులు చెల్లించేదాకా పోరు..

వెంటనే నిధులు విడుదల చేయాలి

మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీల డిమాండ్

నర్సంపేట డివిజన్‌లో నిరసన కార్యక్రమాలు

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 26: 'మేము గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాం. అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులు చేశాం. బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల కుటుంబాలు గడవక ఆర్థికంగా తీవ్ర అవస్థలు పడుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బకాయి బిల్లులు విడుదల చేయాలి' అని మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. పెండింగ్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీల పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా నేటికీ మాజీ ప్రజాప్రతినిధుల పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని విమర్శించారు. నేడు కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు గొడిశాల రాంబాబుగౌడ్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, మండల రవీందర్, మొలుగూరి చంద్రమౌళి, బరిగెల లావణ్య, కిశోర్, సుజాత, రాజు, మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, వీరన్న, తుత్తూరు కోమల, బండారు రమేశ్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, భీమయ్య, రాజిరెడ్డి, కరుణాకర్, రవి, యువరాజ్ పాల్గొన్నారు.

నెక్కొండ: ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన..

తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నల్లబెల్లి/చెన్నారావుపేట/ఖానాపురం/దుగ్గొండి/నెక్కొండ: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట మాజీ సర్పంచ్‌లు దీక్ష చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నానెబోయిన రాజారాం మాట్లాడుతూ తాము ఐదేళ్లపాటు గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో సీసీరోడ్లు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, రైతు వేదికలు, మిషన్ భగీరథ పైపులైన్లు వేయించామన్నారు. మేజర్ పంచాయతీలకు రూ. 50 లక్షల నుంచి రూ. 70 లక్షల వరకు, మైనర్ జీపీలకు రూ. 12 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీవో నర్సింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. దీక్ష శిబిరానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జి గందె శ్రీనివాస్‌గుప్తా, హింగ్లి శివాజీతోపాటు ఎంసీపీఐ(యూ) మండల ప్రధాన కార్యదర్శి దామ సాంబయ్య, తెలంగాణ ఉద్యమకారుడు భట్టు సాంబయ్య, బొట్ల నరేశ్ మద్దుతు ప్రకటించారు. చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట మాజీ సర్పంచ్‌లు ధర్నా నిర్వహించి, ఎంపీడీవో శ్రీవాణికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అనముల కుమారస్వామి, బద్దూనాయక్, భిక్షపతి, రమేశ్, సమ్మునాయక్, లాలూనాయక్, రజితా వీరన్నానాయక్, అంద్ర విజయా బాలజోజి, మాజీ ఎంపీటీసీలు శ్రీను, కడారి సునీతా సాయిలు పాల్గొన్నారు. అలాగే, ఖానాపురం మండలంలోని మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో భారతికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాస ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని స్వప్న, శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ షేక్ సుభాన్‌బీ, మౌలానా, మాజీ సర్పంచ్‌లు పద్మావతి, వెంకన్న, హర్య, ఐలయ్య పాల్గొన్నారు. అంతేకాకుండా పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ దుగ్గొండిలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గురువారం నిరసన, నిరాహార దీక్ష నిర్వహించారు. ప్లకార్డులు చేతబూని ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో లెక్కల అరుంధంతికి వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచ్‌లు మెగ్గం మహేందర్, మోడెం విద్యాసాగర్, ఓడెటి తిరుపతి రెడ్డి, ఏడెల్లి ఉమేశ్‌రెడ్డి, లింగంపల్లి రవీందర్, రేవూరి సురేందర్‌రెడ్డి, నీలం పైడయ్య, అంకిల్ల రవి పాల్గొన్నారు. నెక్కొండలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మాదాసు రవి ఆధ్వర్యంలో ఎంపీడీవో దయాకర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు హరికిషన్‌నాయక్, రవి, సురేందర్, భాస్కర్, సుదర్శన్, కుమార్, మోహన్, వెంకన్న పాల్గొన్నారు.

దుగ్గొండి: ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన మాజీ సర్పంచ్‌లు

మాజీ మంత్రి కేటీఆర్‌తో సదాంత్, సరిత, మంజుల

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

మట్టెవాడ, సెప్టెంబర్ 25: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం బీఆర్ఎస్ 29వ డివిజన్ నేతలు కలిశారు. 29వ డివిజన్‌లోని కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చినట్లు డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో కొడకండ్ల సరిత, కూనమల్ల మంజుల ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న మార్నేని రవీందర్‌రావు

వర్ధన్నపేటలో డీసీసీ బ్యాంకు తనిఖీ

వర్ధన్నపేట, సెప్టెంబర్ 26: వర్ధన్నపేటలోని డీసీసీ బ్యాంకును గురువారం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. పంట రుణమాఫీ వివరాలను తెలుసుకున్నారు. మాఫీ అయిన రైతులకు వెంటనే పంట రుణాలు మంజూరు చేయాలని సూచించారు. రుణాల రివకరీపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్‌ఖన్నా ఉన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 26: యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ సూచించారు. వరంగల్ తిలక్‌రోడ్డులో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గురువారం రాత్రి గంజాయి, గుట్కా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, హెల్మెట్ లేకుండా బైక్‌పై ప్రయాణిస్తే కలిగే అనర్థాలపై వివరించారు.

వడ్లకొండలో ఉరేసుకుని ఒకరి మృతి

పర్వతగిరి, సెప్టెంబర్ 26: ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన వడ్లకొండలో జరిగింది. గ్రామానికి చెందిన అలుగునూరి సమ్మయ్య(65) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దవాఖానల్లో చికిత్స పొందినా నయం కాకపోవడంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

గీసుగొండ, సెప్టెంబర్ 26: వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట లోని ఆనంద వృద్ధాశ్రమంలో గురువారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు చెస్, కర్ర సాము, పాటలు, పొడుపు కథల పోటీలు నిర్వహించారు. కాగా, 102 ఏళ్ల వృద్ధుడు కర్ర సాము చేసి ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ అరుణ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు పిల్లలు తోడుగా ఉండాలన్నారు.

నన్నపునేనికి నాయకుల పరామర్శ

గిర్మాజీపేట, సెప్టెంబర్ 26: మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, గురువారం తెలంగాణ రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్స్ మాజీ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్ శివనగర్‌లోని నన్నపునేని స్వగృహంలో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో పెంచాల గోపన్న, కుసుమ అశోక్, కొత్తగట్టు సుధాకర్, కేడల పవన్, అల్లెపు వెంకటస్వామి పాల్గొన్నారు.

'రేషనలైజేషన్ జీవో మార్చాలి'

గీసుగొండ, సెప్టెంబర్ 26: రేషనలైజేషన్ జీవోను మార్చాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవిందరావు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో గురువారం డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రవీందర్, సూరయ్య, రమేశ్ పాల్గొన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 26: పంటల్లో చీడపీడల నివారణకు తిమ్మంపేటలో గురువారం రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జీవ నియంత్రణ ప్రయోగశాల సహాయ సంచాలకులు బీఎల్ మాధవి పసుపు, మక్కజొన్న, మిరప పంటల్లో సస్యరక్షణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో ఏవో బానోతో మాధవి, ఏఈవో వైజయంతి, రైతులు రాజ్‌కుమార్‌రెడ్డి, శోభన్‌బాబు, రవికుమార్, ఓంకార్‌రెడ్డి, అశోక్, రాజు పాల్గొన్నారు.

సమాచార హక్కుచట్టం నియోజకవర్గ కన్వీనర్‌గా రాహుల్

పర్వతగిరి, సెప్టెంబర్ 26: సమాచార హక్కుచట్టం వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్‌గా మండలానికి చెందిన ఎడ్డు రాహుల్ నియమితులయ్యారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీ బాధ్యులకు ఆయన గురువారం కృతజ్ఞతలు తెలిపారు.

'టఫ్' ఎన్నిక ఏకగ్రీవం

నల్లబెల్లి, సెప్టెంబర్ 26: తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ(టఫ్)ని గురువారం మండలకేంద్రంలోని జీపీ కార్యాలయ ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తంగెళ్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ కుమారస్వామి, కోశాధికారిగా ఓదెల రవి, అధికార ప్రతినిధిగా పల్లికొండ రవి ఎన్నికయ్యారు.

లడ్డూ ప్రసాదం కల్తీపై రాస్తారోకో

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 26: తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీపై గురిజాల వేంకటేశ్వరస్వామి భజన మండలి ఆధ్వర్యంలో గురువారం మహేశ్వరంలో ధర్నా నిర్వహించారు.

జోనల్‌స్థాయి క్రీడలను జయప్రదం చేయాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 26: జల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగనున్న జోనల్‌స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంఈవో, హెచ్ఎం సరళ అన్నారు. చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు నేడు, రేపు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అండర్ 14, 17 విద్యార్థులకు వేర్వేరుగా ఈ పోటీలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

VAAGDEVI PHARMACY COLLEGE
BOLLIKUNTA, WARANGAL - 506005
(AUTONOMOUS)
(Approved by PCI, Affiliated to JNTU, Hyderabad)
Mobile No. 7799096969 & 8886536969

NOTIFICATION FOR
B.PHARMACY, M.PHARMACY & PHARM.D.
B-CATEGORY SEATS FOR THE ACADEMIC YEAR 2024-25

Applications are invited from eligible candidate for the following courses under category B seats for the academic year 2024-25.

Courses Offered		College Code
B.Pharmacy	M.Pharm Pharmaceutical Analysis	VGPC
Pharm D.	M.Pharm Regulatory Affairs	
M.Pharm Pharmaceutics	M.Pharm Pharmacology	

Applications can be obtained from the college on all working days between 10 AM to 5 PM Filled in applications shall be submitted on or before 05-10-2024. Admissions will be made as per the guidelines issued by the Government of Telangana & JNTUH from time to time.

Date : 26-09-2024
Sd/- Ch. Devender Reddy
Secretary & Correspondent

పీఎం విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

ఖిలావరంగల్, సెప్టెంబర్ 26: పీఎం విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. పీఎం విశ్వకర్మ పథకంపై కలెక్టరేట్‌లో గురువారం సమీక్షించారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఈ పథకానికి అర్హులన్నారు. వడ్రంగి, కమ్మరి, కంసాలి, కుమ్మరి, మేదరి, ఉప్పరి, ఎరుకలి, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలు అల్లేవారు, దర్జీ, బెస్త తదితర చేతివృత్తులు చేసుకునే వారిలో కుటుంబంలో ఒక్కరికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు. సమీక్షలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వీఎస్ రాజు, ఇన్‌చార్జి డీపీవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, బీసీ వెల్ఫేర్ అధికారి లతారెడ్డి, ఎల్‌డీఎంఎల్ రాజు, మెప్మా పీడీ రేణుక పాల్గొన్నారు.



వరంగల్: ఎగ్జిబిట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అభినందనలు

రాష్ట్రంలో అత్యధిక యువ టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేసి జిల్లాను రెండో స్థానంలో నిలిపినందుకు కలెక్టర్ సత్య శారదను రాష్ట్ర పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ వాణిప్రసాద్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో నేడు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరుగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవంలో పాల్గొనాలని కలెక్టర్‌ను ఆహ్వానించారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకే ప్రదర్శనలు

వరంగల్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని కలెక్టర్ సత్య శారద అన్నారు. ఏవీవీ కళాశాలలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. విద్యార్థుల 45 ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి యువజనోత్సవాలు, సైన్స్ మేళా సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫొటోలు దిగారు. కార్యక్రమంలో డీఈవో జ్ఞానేశ్వర్, డీఐఈవో, డిగ్రీ కళాశాల నోడల్ అధికారి నవీన్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి, ఎన్ఎస్ఎస్ కో అర్డినేటర్ శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఖిలావరంగల్: మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

నేడు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 26: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కమ్), తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విదేశాల్లో ఉద్యోగాల కోసం శుక్రవారం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వరంగల్ ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఉమారాణి తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకు ములుగు రోడ్డులోని బాలుర ఐటీఐ క్యాంపస్‌లోని ఆర్‌డీడీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొనాలని సూచించారు. వివరాలకు 9985483931, 7995957779 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఆరుగురిపై కేసు నమోదు

ఖిలావరంగల్, సెప్టెంబర్ 26: పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఏకశిలనగర్‌కు చెందిన కోడెం హరిప్రసాద్(42) ఇంట్లో టాస్క్‌ఫోర్స్ సీఐ ఎస్ రవికుమార్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. పేకాడుతున్న హరిప్రసాద్, కరీమాబాద్‌కు చెందిన కడారి కుమార్, కే వీరేశం, ఖిలావరంగల్‌కు చెందిన కుసుమ పూర్ణచందర్, కంది పూర్ణచందర్, ఎస్ఆర్ఆర్‌తోటకు చెందిన గుర్రపు కిరణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 30,360 నగదు, ఆరు మొబైళ్లు, నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
నయీమ్‌నగర్ శాఖ
హనుమకొండ

అనుబంధం-2A (డిమాండ్ నోటీసు)

రుణగ్రహీత: శ్రీమతి తంగెళ్లపెల్లి పుష్పవతి, C/O. వెంకటేశ్వర్లు, ఇం.నెం.6-3-144, మచిల్లి బజార్, హనుమకొండ, తెలంగాణ-506001.
సహ-రుణగ్రహీత: శ్రీమతి తంగెళ్లపెల్లి క్రిష్ణవేణి తండ్రి వెంకటేశ్వర్లు, ఇం.నెం.6-3-144, మచిల్లి బజార్, హనుమకొండ, తెలంగాణ-506001.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.
శ్రీమతి తంగెళ్లపెల్లి పుష్పవతి మరియు తంగెళ్లపెల్లి క్రిష్ణవేణి వారు కాలానుగతంగా మా కెనరా బ్యాంక్, నయీమ్‌నగర్ శాఖ, ఇం.నెం.2-1-583/1, లిలయన్స్ డిజిటల్ ఎదురుగా, నయీమ్‌నగర్, హనుమకొండ, తెలంగాణ-506009 నుండి దిగువ రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

క్ర.సం.	లోన్ నెం.	లోన్ స్వభావం/పరిమితి	మంజూరు తేది	12-09-2024 నాటికి మొత్తం	వడ్డీ రేటు
1.	160001058432	హౌసింగ్ లోన్	06-09-2022	రూ. 32,92,680.27	11.51%
2.	164002811265	హోమ్‌లోన్ సెక్యూర్	11-11-2022	రూ. 2,46,212.68	11.86%

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున 09-09-2024న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ 12.09.2024 నుండి అరవై రోజులలోగా జమ అయిన మరియు అప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో మొత్తం బకాయి రూ. 35,13,319.95/- (ముప్పై ఐదు లక్షల పదమూడు వేల మూడు వందల పందొమ్మిది రూపాయల తొంబై ఐదు పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము.
మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగాను షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. అమలులో గల సబ్జెక్ట్ చట్టం మరియు/లేదా ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్ములను కోరడమైనది.
శాఖ రికార్డ్‌లో లభించే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా డిమాండ్ నోటీసు కూడా మీకు జారీ చేయబడింది.

షెడ్యూల్
తనఖా పెట్టిన /తాకట్టు పెట్టిన ఆస్తుల నిర్దిష్ట వివరాలు దిగువ తెలియజేయబడినవి.

క్ర.సం.	చర	టైటిల్ హోల్డర్ పేరు
1.	లేదు	NA
క్ర.సం.	స్థిర	టైటిల్ హోల్డర్ పేరు
1.	GWMC పరిధిలో, హనుమకొండ, బ్రాహ్మణవాడ వద్ద గల, ఇం.నెం.6-3-144లో 200.00 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్లు మొత్తం విస్తీర్ణంలో భూమి మరియు భవనం కలిగిన ఆస్తి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 12 అ.రోడ్, దక్షిణం: సారయ్య ఇల్లు, తూర్పు: సారయ్య మరియు ఇతరుల ఖాళీ ప్రదేశం, పడమర: ఎన్.హరి శంకర్ ఇం.నెం.6-3-143.	తంగెళ్లపెల్లి పుష్పవతి

తేది: 27-09-2024, ప్రదేశం: హనుమకొండ
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
ఆత్మకూరు శాఖ
హనుమకొండ

అనుబంధం-2A (డిమాండ్ నోటీసు)

రుణగ్రహీత: శ్రీ కుంబ సుదర్శన్ తండ్రి పాపయ్య, ఇం.నెం.3-352, పరకాల మండలం, వరంగల్, తెలంగాణ-506164.
హామీదారు: శ్రీ కుతూరు ప్రతాప్ రెడ్డి, ఇం.నెం.5-160, మెయిన్ రోడ్ పరకాల, పరకాల వరంగల్, తెలంగాణ-506164.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.
శ్రీ కుంబ సుదర్శన్ తండ్రి పాపయ్య వారు కాలానుగతంగా మా కెనరా బ్యాంక్, ఆత్మకూరు శాఖ, ఇం.నెం.8-323/సి, మెయిన్ రోడ్, ఆత్మకూరు, హనుమకొండ, 506342 నుండి దిగువ రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

క్ర.సం.	లోన్ నెం.	లోన్ స్వభావం/పరిమితి	మంజూరు తేది	12-09-2024 నాటికి	మొత్తం వడ్డీ రేటు
1	1325619008804	హౌసింగ్ లోన్	19-10-2016	రూ. 27,01,309.51	11.66%

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున 09-09-2024న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ 12-09-2024 నుండి అరవై రోజులలోగా జమ అయిన మరియు అప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో మొత్తం బకాయి రూ. 27,01,309.51/-(ఇరవై ఏడు లక్షల ఒక వేయి మూడు వందల తొమ్మిది రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము.
మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగాను షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. అమలులో గల సబ